

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,2 మే 2025

8 పేజీలు


## ప్రధాని అమరావతి పర్యటన ఏర్పాట్ల సన్నద్ధతపై
# జిల్లా కలెక్టర్ సమీక్ష



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 2వ తేదీ శుక్రవారం దేశ ప్రధానమంత్రి అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః శంకుస్థాపనకు విచ్చేయుచున్న నేపథ్యంలో కోనసీమ జిల్లా నుండి ఈ యొక్క కార్యక్రమానికి గాను సుమారుగా 2,800 మందిని 70 బస్సుల్లో తరలిస్తున్నట్లు జిల్లాకలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారులతో సమావేశం నిర్వహించి ప్రధాన మంత్రి అమరావతిపర్యటన ఏర్పాట్ల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క నియోజకవర్గానికి 10 బస్సులు కేటాయించి ఏడు నియోజకవర్గాల నుండి 70బస్సులను ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారులు స్పెషల్‌ఆఫీసర్లుగా నియమించామన్నారు. వీరు సంబంధిత శాసన సభ్యుల సమన్వయంతో స్వయంసహాయక సంఘాల సభ్యులు, వేతన కూలీలు, ఇతర రంగాల నుండి జనాభాను సమీకరించి మండలానికి రెండు మూడు బస్సులు చొప్పున ఏర్పాటు చేసి రెండోతేదీ ఉదయం6 గంటలకు బస్సులు బయలుదేరాలని ఆదేశించారు.ఈ యొక్క బస్సులలో త్రాగునీరు, బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. ఒక్కొక్క బస్సులో భోజన ఏర్పాట్లకై ఒక్కొక్కరిచొప్పున ఈవోఆర్డీలు,

- తరువాయి 2లో..

## బాలికల భవితకు
# కిశోరి వికాసం పోస్టర్ విడుదల

- 12 రోజుల్లో 12 అంశాలపై అవగాహన
- మే 2వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బాలికల రక్షణ మరియు వారి అభివృద్ధి ముఖ్య లక్ష్యాలుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే "కిశోరి వికాసం" ప్రోగ్రామ్ అని కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ షణ్మోహన్ సగిలి తెలియజేశారు. గురువారం ఆయన కిశోరి వికాసంపై సమ్మర్ క్యాంపైన్‌నిర్వహణకు సంభందించి ప్రచురించిన పోస్టర్ని విడుదల చేయసారు. కిశోరి వికాసం ద్వారా బాలికలు అందరిలోనూ విద్య, నైపుణ్యం, ఎదుగుదల,పోటీతత్వం,వ్యక్తిగత పరిశుభ్రత తదితర 12అంశాలపై బాలికల్లో అవగాహన కల్పించనున్నారని ఆయన తెలియజేశారు. మే 2నుండి జూన్ 10వ తేదీ వరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలోవార్డు,గ్రామసచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 11సంవత్సరాలు నుండి 18సంవత్సరాలు లోపు గల బాలికలను మరియు డ్రాపౌట్స్‌ను గుర్తించి వారిని గ్రూపులుగా తయారుచేసివారికి శిక్షణ ఇవ్వనున్నారని తెలియజేయడం అయినది. తల్లిదండ్రులు విధిగా ఈ కిశోరి వికాసం కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని ఆ విధంగా కాకినాడ జిల్లా బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపు నివ్వడం జరినది. మే 2న బాలికల సమిష్టి పరిచయం, 6న ఋతుక్రమ పరిశుభ్రత, నిర్వహణ, లైంగికవిద్య,9నబాల్య వివాహం, పునరుత్పత్తి, ఆరోగ్యం,13న బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం,16నకౌమారదశలో ఇనుము లోపం, రక్తహీనత, 20న లింగ అసమానత, 23న విద్య, కెరీర్, మార్గ దర్శకత్వం, నైపుణ్యాల ప్రాముఖ్యం,27న సైబర్ మోసాలు, ఆన్లైన్ భద్రత, సమస్యలు, 30న ఆర్థిక నిర్వహణ, జూన్3న కౌమార బాలికల నాయకత్వం, సాధికారిత, 6న శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు ప్రాముఖ్యం,10న బాల్య వివాహంతో కలిగే అనర్థాలపైఅవగాహన కల్పిస్తారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయడం అయినది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి భాద్యతలు అప్పగించారు, వీరిలో మహిళా పోలీస్ కన్వీనర్‌గా, అంగన్వాడీ టీచర్, ఎఎన్ఎం,విలేజ్ ఆర్గనైజర్‌లు సభ్యులుగాఉంటారు,మరియు గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్

- తరువాయి 2లో..

# లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోండి

- మంత్రి అచ్చెన్నాయుడును కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లలో ఇచ్చిన లక్ష్యాలను సడలించి లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవసాయ శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కలసి కోరారు. ఇటీవల రైతులుఈ విషయాన్నితనదృష్టికి తీసుకురావడంతో విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు సత్యానందరావు కృషి

- తరువాయి 2లో..

## నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) 2025 పరీక్షలు
# అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు

- ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదు
- ముందుగా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలి
- జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాల్లో 2760 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు
- జాయింట్ కలెక్టర్‌తో కలిసి క్షేత్ర స్థాయి, నోడల్ అధికారుల దిశా నిర్దేశం -కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నీట్ 2025 (నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చెయ్యాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా కూడా పరీక్షా కేంద్రాలోకి అనుమతించ రాదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుతో కలిసి పరీక్ష కేంద్రాల ఏర్పాటు పై సమన్వయ శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ,తూర్పు గోదావరి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆటంకం లేకుండా "నీట్ 2025" ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించాల్సి ఉందన్నారు.మే 4వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ముందుగా పరీక్షా కేంద్రంలోకి రావాలని కోరారు.అందుకు అనుగుణంగా వివిధశాఖలకు కేటాయించిన విధులకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 8కేంద్రాల్లో 2760మంది అభ్యర్థులు నీట్ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు మరియు భద్రత విషయంలో తగిన జాగ్రత్తలుతీసుకోవాలని ఆదేశించారు.ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు రవాణా చేసే సమయంలో

- తరువాయి 2లో..

# ఐఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే




కాకినాడ,మేజర్‌న్యూస్ : 139వ మే డేను కాకినాడ సిటీలో ఐఎఫ్టియు ఘనంగా నిర్వహించింది. గవర్నమెంట్ జనరల్ ఆస్పటల్ వద్ద యూనియన్ అధ్యక్షులు బంగారు సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కోర్టు ఎదురుగా గల బస్ స్టాప్ వద్ద ఐఎఫ్టియు జెండాను గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.వి.రమణ ఆవిష్కరించారు. అనంతరం పర్లోపేట మహాత్మ జ్యోతిరావు పూలే కాలనీలో ఐ ఎఫ్ టి యు జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనం తరం జరిగిన బహిరంగ సభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నయని, కార్మిక చట్టాలు రద్దుచేసి, లేబర్ కోడ్లను తీసుకువస్తున్నాయని ఈ లేబర్ కోడ్లు కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికవర్గం దృఢంగా పోరాడి రద్దు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి నారాయణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఆర్ రఘువులు మాట్లాడుతూ ప్రతి కార్మికునికి నెలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులతో సమానంగా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో కే.నరసింహ, జి.దుర్గారావు, లోవరాజు, కె.వి.రమణ, ఎస్.రాజేష్, నాగబాబు, వీరబాబు, తలుపులు, ప్రసాద్, ఎల్లారావు, త్రిమూర్తులు, చంద్ర రావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.




## జగ్గయ్య చెరువు కాలనీలో ఘనంగా మేడే వేడుకలు

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో మే డే ( ప్రపంచ కార్మికుల ఐక్యత దినోత్సవ) వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక నాయకులు బండి రవి, గాది కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి గుడి వద్ద భవన నిర్మాణ కార్మికులు మరియు స్థానికులతో కలిసి కార్మిక చిహ్నామైన ఎర్రజెండాను ఎగురవేశారు.

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినందించారు. ప్రపంచ కార్మికుల ఐక్యతను చాటే విధంగా కార్మికుల ఐక్యత దినోత్సవం (మేడే)ను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను స్పష్టంగా అమలుపరిచినప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే పురస్కరించుకుని గురువారం జగ్గంపేటలోని స్టాలిన్ భావన వద్ద నుంచి జేవియర్ కాంప్లెక్స్ మీదుగా దేవి సెంటర్ వరకు ఎర్రజెండాలతో అరుణోదయ కళాకారులు డప్పులతో, నృత్యాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కారుకొండ శ్రీనివాస్ ఎర్రజెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మేడేను ఉద్దేశించి ఐఎఫ్టియు జాతీయ కమిటీ సభ్యులు ఈ చిట్టిబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ అమెరికాలో ఉన్న భారత నిరుద్యోగులకు వ్యతిరేకంగా వ్యవహరించి అక్కడ మన వారిని ఇండియాకు పంపించే తీరును ఖండిస్తూ దేశ ప్రజలు మేడేను జరుపుకోవాలని కోరడం జరిగిందన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని దినం పోరాడి సాధించుకున్న ఇంకా కార్మికులతో ఆయా యజమానులు 12 గంటల పని చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జాతీయ కమిటీ సభ్యులు వీ చిట్టిబాబు, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆంధ్ర కమిటీ సభ్యుడు మొరుకుర్తి రాజు, కే శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ పెద్దాపురం డివిజన్ సభ్యురాలు కే లక్ష్మి, కే బాబురావు, ఎస్ రామిరెడ్డి, పి వై డబ్ల్యూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి శాంతి,బి.భవాని, అరుణోదయ కళాకారులు పక్షాల ధర్మారెడ్డి, సుగుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) 2025 పరీక్షలు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

తగిన బందోబస్త్ నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణా కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంటుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద తగిన విధంగా శానిటరీ, విద్యుత్ సరఫరా, మెడికల్ క్యాంపు , ప్రిస్కింగ్ ఏర్పాట్లు కోసం తగిన సిబ్బందిని నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని,అందుకుఅనుగుణంగా పోలీసు అధికారులతో సమన్వ యం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద మే నెల మూడు, నాలుగు తేదీల్లో ఇంటర్నెట్, జిరాక్స్ షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు. నీట్ ఎగ్జామ్స్ నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని బస్ స్టేషన్‌ల నుండి సంబంధిత పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వర కు, సాయంత్రం 5:00 గంటల నుండి 7 గంటల వరకు బస్సు లు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి పరీక్షా కేంద్రాల వద్ద మె డికల్ కిట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఫైర్ సేఫ్టీ సర్వీసు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేంద్రీయ విద్యాలయ జి. విజయ లక్ష్మి, అదనపు ఎస్పీ సుబ్బరాజు, ఇతర డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ప్రధాని అమరావతి పర్యటన ఏర్పాట్ల సన్నద్ధతపై

## జిల్లా కలెక్టర్ సమీక్ష

మొదటిపేజి తరువాయి

ఉపతాసిల్దార్లు,ఆర్ఐలు, మున్సిపల్ సిబ్బందిని నియమించాలన్నారు. అదేవిధం గా ప్రతి బస్సులో ఏఎన్ఎం, పోలీస్ కానిస్టేబుల్ విధుల కొరకు నియమించాలన్నారు. జిల్లా రవాణా అధికారి రూట్ మ్యాప్‌ను బస్సులను సిద్ధం చేస్తారని అదేవిధంగా బస్సుల డ్రైవర్లు, క్లీనర్లు చరవాణి నెంబర్లు కంట్రోల్ రూమ్ సిబ్బందికి తెలియజేయాలని ఆదేశించారు.

ఉదయం 10 గంటలకు అల్పాహారాన్ని ఏలూరు సమీపంలో ఒక ప్రాంతంలో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన ప్యాకెట్లను విజయవాడ సమీపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ బస్సులు అమరావతికి మధ్యాహ్నం 1.30 గంటలకు విధిగా చేరుకోవాలన్నారు. లేని పక్షంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. తిరుగు ప్రయాణంలో బస్సు ఇన్చార్జులైన ఈవోఆర్డీలు ఉప తాసిల్దార్లు, మున్సిపల్ సిబ్బంది రాత్రి భోజనం ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయా ఖర్చులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాస్థాయిలో అన్ని ప్రక్రియలు క్షుణ్ణంగా పర్యవేక్షిం చేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఎవరికైనా సందేహాలు సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్‌రూమ్‌కి సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డిఆర్డిఏ పిడి జయచంద్ర గాంధీ,డ్వామా పిడి మధుసూదన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ.కే.పీ.ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, డివిల్‌డివో రాజేశ్వరరావు, డిపిఓ శాంత లక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎం అండ్ హెచ్ఓ ఎం.దుర్గారావు దొర, ఎస్‌డిసి కృష్ణమూర్తి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భవితకు కిశోరి వికాసం పోస్టర్ విడుదల

మొదటిపేజి తరువాయి

కార్యదర్శి, విఆర్వో, డిఆర్‌డిఎ, మెప్మా, విధ్యా, పోలీస్,ఇంటర్‌బోర్డ్, ఎస్ఎస్ఎ, స్కిల్ డెవలోప్మెంట్, శాఖలకు సంభంధించిన సిబ్బంది అందరు పాల్గొనాలని,ఇది ఒకస్ఫూర్తి దాయకంగా అందరు సమన్వయంతో వారి పరధిలో ఉన్నటువంటి ప్రతీ బాలిక కిశోరి వికాసం ద్వారా గ్రూప్‌ల్లో చేర్పించి వారిని చైతన్య వాంతులుగా చేయవలసిన భాద్యతఅందరిపైఉన్నదని తెలియ పర్చడం అయినది. ఆ దిశగా జిల్లా స్థాయి ఆఫీసర్లు, మండల స్థాయి వారికి, మండల స్థాయి అధికారులు గ్రామ మరియు వార్డు అధికారులకు మార్గదరసుకత్వం వహిస్తూ కిశోరి వికాసం ప్రోగ్రామ్ విజయవంతం గా నిర్వహించేలా చూడాలి అని మెప్మా పిడి, డిఎం&హెచ్‌వో, ఐసిడిఎస్ పిడిలకు సూచించడం అయినది.

దీనిపై ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో పెట్టి ఈకార్యక్రమం అమలు అయ్యే విధానాన్ని పర్యవేక్షించ వలసినదిగా ప్రాజెక్టు డైరెక్టర్,మహిళా అభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖ, కాకినాడ జిల్లా వారిని ఆదేశించడం అయినది.

## లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోండి

మొదటిపేజి తరువాయి

చేస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరుమండలంలో 8,998ఎకరాల్లో, రావులపాలెంమండలం 4728 ఎకరాల్లో,కొత్తపేట మండలంలో 6812 ఎకరాల్లో, ఆత్రేయపురం 4494 ఎకరాల్లో ధాన్యం పంట విస్తీర్ణం ఉందని తెలిపారు. 95 వేల 568 మెట్రిక్ టన్నుల దిగుబడి ఉందని వివరించారు. ఇందులో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం 30 వేల 625 మెట్రిక్ టన్నులు ఇచ్చారని మంత్రికి వివరించారు. ఈ లక్ష్యాలను పెంచి మరో 40 వేల 138 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు. అలాగే సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్‌ను కూడా కోరడం జరిగింది.

# లబ్ధిదారులకు పింఛన్లు బాధ్యతగా అందించాలి





**– రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి నాయక్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో సామాజిక పింఛన్లు ఒకటో తేదీ నే లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి పింఛన్లు బాధ్యతగా పంపిణీ చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి గ్రామంలో శ్యామల దివ్య జ్యోతి, మడకం శైలజ వికలాంగు పింఛన్లు పంపిణీలో గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతినెల 1వ తేదీన సామాజిక పింఛన్లు లబ్ధిదారులు గృహాలకు వెళ్లి పంపిణీ చేయాలన్నారు. పింఛన్ పంపిణీలో ఎవరైనా డబ్బులు అడుగుచున్నది లేనిది ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో ఎంతమంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నది, అదేవిధంగా ఎన్ని పంచాయితీలు, ఎన్ని గ్రామాలు ఉన్నది ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో వివిధ గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని ఎంపీపీ సార్ల లలిత కుమారి, సర్పంచ్ కొండ జాకబ్ ముఖ్య కార్యదర్శికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు శ్రీనివాస్ విశ్వనాథ్, చుండం శ్రీనివాసరావు దొర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, సర్పంచ్ కొండ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు అర్ధమయ్యేలా పాఠాలు చెప్పాలిఏజెన్సీ ప్రాంతంలో ఈ సంవత్సరం పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం మండలం ఇర్లపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఈ సంవత్సరం పదో తరగతి ఫెయిల్ అయిన గిరిజన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక క్లాసులకు సంబంధించిన కేంద్రాన్ని గిరిజన గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆయా సబ్జెక్టుల్లో అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలన్నారు. విద్యార్థులు అందరు పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు ఒకటికి రెండుసార్లు పాఠాలు చెప్పాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విద్యార్థులకు అర్థం కాకపోతే మళ్లీ చెప్పమని ఉపాధ్యాయుల అడగాలన్నారు. మే 19 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ముందుగా ఒక్కొక్క సబ్జెక్టుకు విద్యార్థులకు అర్థమైంది లేనిది ప్రీ పరీక్షలు పెట్టాలన్నారు. సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన విద్యార్థులందరూ పరీక్షలు రాసి మీకు నచ్చిన సబ్జెక్టులలో ఇంటర్మీడియట్ లో జాయిన్ కావడానికి విద్యార్థులందరూ పాస్ అవ్వాలన్నారు. ముఖ్య కార్యదర్శి వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ బి.కిషోర్ పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి శిక్షణాశిబిరం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ మరియు కాకినాడ శాఖ వారిచే రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు కు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి ) వేదిక కానున్నది. ఈ నెల 2 నుండి 5 వ తారీఖు వరకు జరగనున్న ఈ సదస్సులో రాష్ట్ర నలుమూలల నుండి యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు రానున్నారు. సదస్సులో రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు, సూత్రాలను, లక్ష్యాలను తెలియజేస్తారు. ప్రథమ చికిత్స పై అవగాహన, విపత్తుల నిర్వహణ, రోడ్ల భద్రత మాదకద్రవ్యాల వ్యతిరేకత, పర్యావరణ పరిరక్షణ, కెరియర్ డెవలప్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, రక్తదానం పై అవగాహన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని కార్యక్రమ నిర్వాహకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ వై డి రామారావు తెలియజేశారు. యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాలతో పాటు క్షేత్రస్థాయి సందర్శనలను కూడా నిర్వహించనున్నట్లు కాకినాడ ఐ ఆర్ సి యస్ వైస్ చైర్మన్ , ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ




**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** మేడే (ప్రపంచ కార్మికుల ఐక్యత దినోత్సవం) సందర్భంగా పిఠాపురం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ఐక్యతా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, మార్కెట్ సెంటర్ కోట గుమ్మం మెయిన్ రోడ్డు మీదుగా..ఉప్పాడ బస్టాండు వరకు ర్యాలీ సాగి ంది. ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. స్థానిక ఉప్పా డ బస్టాండ్ రిక్షా కార్మిక సంఘం వద్ద బహిరంగ సభ నిర్వహిం చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజ్ కుమార్ మాట్లా డుతూ... పార్లమెంట్లో కార్మిక హక్కు చట్టాలను కాలరాస్తూ కేవలం నాలుగే లేబర్ కోడ్‌లుగా చట్టాన్ని చేయడాన్ని కార్మికులందరూ వ్యతిరేకించాలని, ప్రజా పాలన పోయి మతాల మధ్య విభేదాలు సృష్టించడం జరుగుతుందని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటుపరం చేయడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగ సూత్రాలను కూడా మార్పు చేయడం, పార్లమెంటు రాజ్యసభలో చర్చను సాగడం ఎంత మాత్రం దేశ ప్రజలకు కార్మికులకు నష్టం కలిగించే చర్యలని, ఈ విధా నాలను కార్మికులందరూ వ్యతిరేకించాలని, 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటలకు పని గంటల విధానాన్ని అమలు చేయడంలో ఉన్న చొరవ శ్రమకు తగ్గ వేతనంలో ఇచ్చే విధానంలో చూపించాల న్నారు. ఈ నెల 20వ తేదీన భారతదేశ సార్వత్రిక సమ్మె నిర్వహిస్తూ సిఐటియు పిలుపు ఇవ్వడం జరిగిందని,ఈ యొక్క సమ్మెను కార్మికు లం దరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు మండల నాయకులు కే.చిన్నా,కే.విశ్వనాథం,రజక వృత్తిదా రుల సంఘం జిల్లా అధ్యక్షులు నాయకులు కోనేటి రాజు, కే. నాగేశ్వర రావు, భవన నిర్మాణ తాపీ పని వారిసంఘం నాయకులు డి.సత్యనారా యణ, పి.వీరబాబు, కార్పెంటర్ సంఘం నాయకులు పి.చిరంజీవి, జి. వీర బాబు, ఎలక్ట్రికల్ సంఘము నాయకులు రామన్న రాజు, సత్య శ్రీనివాస్, పెయింటర్స్ సంఘం నూతాటి,కృష్ణ, అప్పన్న బాబు, రిక్షా కార్మిక సం ఘం నాయకులు,పి.సత్యనారాయణ, ఎస్.సత్తిబాబు, మున్సి పల్ యూనియన్ ఎల్.నాగేశ్వరరావు, పి.అప్పారావు, ఐద్వా, మణి, నాగు, అంగన్వాడి బి.వెంకటలక్ష్మి,నాగగన్నిక, గోవింద చారి, సూర్యనారాయణ, గోపాలకృష్ణ, అర్జున్ రావు, కే.రమణ ,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మజ్జిగ చలివేంద్రం




పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేసవి దృష్ట్యా దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవస్థాన అసిస్టెం ట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి కె.విజ యలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు, బాటసారులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు దేవస్థానం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం వద్ద ప్రతీరోజు ఉదయం 10 నుండి సాయంత్రం వరకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,సిబ్బంది వెంకట రమణ, గౌరి, వరహాలు, లోవ,శివ, బాటసారులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద తోలేటి బాపిరాజు ఆర్థిక సహకారంతో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. క్రీస్తుశేషులు తోలేటి రామయ్య –పార్వతి దంపతుల జ్ఞాప కార్థం ఈ మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మేడే వేడుకలు పురస్కరించుకొని కార్మికులకు, బాటపారులకు, ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు స్వయంగా మజ్జిగ అందజేశారు.

# కిట్స్ కాలేజ్ అకాడమిక్ అడ్వైజర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, దివిలిలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పది సంవత్సరాల నుండి కళాశాల అకడమిక్ విభాగంలో విశేష సేవలందిస్తున్న పి.వి.రమేష్‌కు ఏప్రిల్ 30న ఢిల్లిలో జరిగిన విశ్వ విద్యా సమ్మేళనం 2025 కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ ఆఫ్‌ద ఇయర్ అవార్డు జలశక్తి మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి, హై కమీషనర్ కౌన్సిలర్ నీలేష్ కుమార్‌ల చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ అవార్డు అందుకున్న పి.వి.రమేష్‌ను కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు అభినందిస్తూ దేశస్థాయిలో తమ అడ్వైజర్‌కు గుర్తింపు రావడం కళాశాలలో అందరూ గర్వించాల్సిన విషయమని తెలిపారు. ప్రిన్సిపల్ డా.డి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పి.వి.రమేష్ ఉన్నతమైన ఆలోచనతో మరింత అధునాతనమైన బోధన అందిస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకడమిక్స్ డా.ఇ.సర్వ రామేశ్వరుడు, ఇఓ జెన్నిబాబు, ఏఓ పెదకాపు, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, తదితరులు పి.వి.రమేష్‌ను అభినందిం చినవారిలో ఉన్నారు.

# రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





**– రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి నాయక్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రబ్బరు పెంచే గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ ఆదేశించారు. మారేడుమిల్లి మండలం పూజారి పాకలు గ్రామంలో గురువారం రబ్బరు రైతుల సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలలో 2,500 ఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి మండలంలో నేషనల్ రబ్బరు ప్రాజెక్టు ఏర్పాటు చేయుటకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రబ్బరు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మండలంలో ఎన్ని ఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేసింది ఎంతమంది రైతులున్నది ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి రబ్బరు సీట్లు వలన ఎంత ఆదాయం వస్తుంది ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో రబ్బరు నర్సరీ ఏర్పాటు చేయాలని, రబ్బర్ మొక్కలు గిరిజన రైతులకు సరఫరా చేయాలని, అదేవిధంగా రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని జానకి రామారెడ్డి, కమలాకర్ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శికి తెలియజేయగా రబ్బరు మొక్కలు, రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో రబ్బర్ ప్లాంటేషన్ వేసుకొనుటకు ఎంతమంది రైతులు సిద్ధంగా ఉన్నది ఆరాతీశారు. ముందుగా ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామాలలో 800ఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేయుటకు ఒక ప్రత్యేక అధికారిని, అదేవిధంగా ఇద్దరు హార్టికల్చర్ అసిస్టెంట్లను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం జాబు కార్డు ఆధారంగా ఒక్కొక్క రైతు ముందుగా ఒకటిన్నరఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేయించాల న్నారు. 2,500 ఎకరాలలో మూడు సంవత్సరాలలో రబ్బరు ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. అనంతరం రబ్బర్ ప్రాసెస్ యూనిట్, రబ్బర్ పాలు ఏ విధంగా తీస్తారు కార్యదర్శి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి. పిహెచ్ఓ చిట్టిబాబు, గిరిజన సంక్షేమశాఖ ఇఇ.ఐ. శ్రీనివాసరావు, డిఇ చైతన్య, ఎంపీడీవోలు శ్రీనివాస్ విశ్వనాథ్, సుండం శ్రీనివాసరావుదొర, ఉపాధిహామీపథకం ఏపీవోస్వామిరైతులు పాల్గొన్నారు.

**ఏజెన్సీలో జీడిపప్పు ప్రాసెస్‌కు సహకారం..** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో వందన్ వికాస కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసిన జీడిపిక్కలు ప్రాసెసింగ్ కొరకు కావలసిన పరికరాలు ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పందిరి మామిడిలో కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఉన్న జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్‌ను, అదేవిధంగా ఇర్లపల్లి గ్రామంలో జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్లను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వందన వికాస కేంద్రాలు అభివృద్ధి చేయుటకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. వందన వికాస కేంద్రాలకు సంబంధించిన సభ్యులకు జీడిపిక్కల ప్రాసెసింగ్‌పై అవగాహన కల్పించాలన్నారు. మూడు నెలలు, ఆరు నెలలకు ఒకసారి జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ల వలన ఎంత ఆదాయం వస్తుంది రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. బాయిలర్లకు, జీడి పిక్కల ప్రాసెసింగ్ షెడ్లు, పరికరాలు కొనుగోలు చేయుటకు ఎంత ఖర్చు అవుతున్నది ఆయన ఆరా తీశారు. ఈ సంవత్సరం ప్రస్తుతం ఎన్ని మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు కొనుగోలు చేసిందిఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో 62 వందన వికాస కేంద్రాలకు 11 క్లస్టర్లుగా ఏర్పాటుచేసి జీడి పిక్కల ప్రాసెసింగ్ చేసిన సభ్యులకు వచ్చిన ఆదాయంలో రోజువారి వేతనాలు ఇచ్చే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఐటీడీఏ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

# ఏడుగురికి కారుణ్య నియామకాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, కాకినాడ నందు గురువారం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు చేతులు మీదుగా జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో పని చేయుచూ ఆకస్మికముగా చనిపోయిన ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు వారసులైనవారికి కారుణ్య నియామకము పై అర్హత అనుగుణముగా అందుబాటులో గల ఖాళీ పోస్టుల యందు ఏడుగురికి జూనియర్ అసిస్టెంట్ గా, ఒకరికి ఆఫీసు సబార్డినేట్ గా మరియు చాలా కాలముగా రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఇద్దరుకి, ఒక డ్రైవర్‌కి జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నత కల్పిస్తూ ఉతర్వులను జారీచేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక దినోత్సవము (మే డే) సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేయుచు ఈ రోజున ఎక్కువమందికి నియామకాలు మరియు పదోన్నతలు కల్పించిచున్నందుకు చాలా సంతోషదాయకముగా ఉన్నది అని, ప్రతిఒక్కరు వారికి కలిగిన ఈ అవకాశముతో ఉద్యోగిగా బాధ్యతతో ప్రజా సేవ చేయాలని సమర్ధవంతముగా తమ యొక్క విధులను నిర్వహించి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ కు మంచి పేరు తీసుకురావలసినదిగా తెలియజేసారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా అధికారి వి.వి.వి.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2020-21 వ సంవత్సరము నుండి గత నాలుగు సంవత్సరములుగా కారుణ్య నియామకము కొరకు మరణించిన ఉద్యోగుల వారసులు నియామకము కొరకు వేచియున్నారని, పదోన్నతులు/రిటైర్మెంట్ వలను కలుగు ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నాము అని, ప్రస్తుతము ఎనిమిది మందికి కారుణ్య నియామకములు మరియు ముగ్గురికి పదోన్నతులు కల్పించినట్లు గా తెలియజేసియున్నారు. ఇంకనూ చాల కారుణ్య నియామక దరఖాస్తులు పెండింగ్ ఉండుట చేత వారకి త్వరిత గతిన కారుణ్య నియామకము ద్వారా ఉద్యోగము ఇచ్చుటకై కలెక్టర్ గారికి విశదికరించగా వారి కామన్ పూల్ నందు ఉద్యోగములు ఇచ్చుటకై ప్రభుత్వము వారికి ప్రతిపాదనలు పంపియున్నారని ప్రస్తుతము సదరు ప్రతిపాదనలు ప్రభుత్వము వారి పరిశీలనలో ఉంది అని తెలిపియున్నారు. నియామక మరియు పదోన్నతి ఉత్తర్వులు తీసుకున్న వారు వారి యొక్క హర్షము వ్యక్తము చేయుచు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మరియు ముఖ్య కార్యనిర్వహణా అధికారి వి.వి.వి.ఎస్.లక్ష్మణరావులకు కృతజ్ఞతలు తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమము నందుఉపముఖ్యకార్యనిర్వహణాధికారి జి.ఎస్.రాంగోపాల్, ఏ.పి పంచాయతి రాజ్ మంత్రిత్వ సిబ్బంది సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.వి. రమేశ్,డి విభాగము పరిపలనాధికారి వి.హెచ్.ఎస్.ఆర్.సుబ్రహ్మణ్యం మరియు ఇతర జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే జెండాలు ప్రదర్శన

**– లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నినదించిన కార్మికులు**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా పెద్దాపురం, మండల పరిధిలో సిఐటియు, సిపిఎంల ఆధ్వర్యంలో వాడవాడలా ఎర్రజెండాలు గురువారం ఆవిష్కరణలు జరిగాయి. పెద్దాపురం పట్టణంలో కార్మికులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో, సినిమా సెంటర్‌లో వినాయకుని గుడి సెంటరులో, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ వద్ద, లారీ యూనియన్ ఆఫీస్ వద్ద, వ్యవసాయ పరిశోధన స్దానం వద్ద, కార్మిక దినోత్సవాలు నిర్వహించి ఎర్రజెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలో యాసలపు సూర్యారావు భవనం వద్ద అల్లూరి సీతారామారాజు విగ్రహానికి పూలమాలలు వేసి, ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, భైలపూడి నూకరాజు, వడ్డి సత్యనారాయణ, రాజమండ్రపు రామారావు, వగ్రే గిరిబాబు, నాగరత్నం, బండారు రామకృష్ణ, గరగపాటి పెంటయ్య, చల్లా విశ్వనాధం, దారపురెడ్డి సత్యనారాయణ, సిరపురపు శ్రీనివాస్, నీలపాల సూరిబాబు, దారపురెడ్డి కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి క్రాంతికుమార్, దాడి బేబి, గంగాధర్, పాశిల రమణ, పలువురు కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో మేడే ర్యాలీలు నిర్వహించారు.

## మే 20వ తేదీన సార్వత్రిక సమ్మె



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గోవిందపురంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఏఐసీసీ టీయూ ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు ప్రసంగిస్తూ కార్మిక హక్కులుహరిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 20వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల రక్తం చిందించి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ లందరికీ 41 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. అసంఘటిత కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం 200 రోజులకు పొడిగించాలని 600 రూపాయలు వేతనం ఇవ్వాలని గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని రాజుచెన్నారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## పిఠాపురం రూరల్ ఎస్సైగా జానీ భాషా



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం రూరల్ ఎస్సైగా జానీ బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పిఠాపురం పట్టణ స్టేషన్ అదనపు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ రూరల్ స్టేషన్ కు ఇన్చార్జిగా వ్యవహారించారు. పిఠాపురం రూరల్ స్టేషన్ పూర్తిస్థాయి ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యతను ఇస్తామని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జానీ భాషా తెలిపారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా మేడే వేడుకలు

**– మేడి స్ఫూర్తితో ముందుకు సాగుదాం**

**– సిఐటియు జిల్లా అధ్యక్షులు రామరాజు పిలుపు**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మే డే ను పరిష్కరించుకొని మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులుమేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజువొమ్మంగి లో తొలుత సిఐటియూ జెండాను సీనియర్ నాయకురాలు ఎన్ మంగ ఎగరవేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం గాఏర్పడికార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే వర్ధిల్లాలి అంటూ బిగ్గరగా నినాదించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు యుటిఎఫ్ గిరిజన సంఘం ఇతర ప్రజా సంఘాల నాయకులు పి.రామరాజు,డి.పైడిమల్లు, ఎస్ ఆచ్చారావు,కె వెంకటలక్ష్మి,కొండ్ల సూరిబాబు,టి.శ్రీనులు మాట్లాడుతూ. ప్రపంచంలోని అనేక పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షోభం మరింత తీవ్రమవుతోందని.ఆ సంక్షోభ భారాలను శ్రామికులపై వేయడం, వాటికి వ్యతిరేకంగా పెరుగుతున్న కార్మికవర్గ పోరాటాలు,ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి మూలంగా అమెరికాతో సహా అనేక దేశాల్లో అధికార పార్టీలు ఎన్నికలలో ఓటమి చెందాయన్నారు. అంతేకాకుండా,భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు,తీవ్రమవుతున్నా శ్రామికవర్గ పోరాటాల నేపథ్యంలో శ్రామికవర్గం మేడే జరుపుకుంటోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోట్లు చేసిందని ఇది చాలా దుర్మార్గం అన్నారు.కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, స్కీం వర్కర్లు అంగన్వాడి,ఆశ, మిడ్డే మీల్స్ వర్కర్లకు పనికి తగిన వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఉద్యోగ,ఉపాధ్యాయులు, కార్మికులు సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లు చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, దింసా,కార్మిక సంఘాల గీతాలకు లయబద్ధంగా చేసిన నృత్యాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశ తాపీ మేస్త్రీ ఎలక్ట్రికల్ హమాలి గిరిజన సంఘం డివైఎఫ్ఐ,యూటీఎఫ్ సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు.సిహెచ్ కుమారి,ఎస్ వీరబాబు, ఎన్ అచ్చారావ్,కె జగన్నాథం,ఎం రమేష్, సిహెచ్ రాంబాబు,కె రాంబాబు,ఎ యోహాన్, బద్రి,ఎన్ రామకృష్ణ,ఎస్ నాగు,సత్యవతి, అమ్మిరాజు,రత్నం, మోహన్, బి వి ఎస్ ఎన్ గుప్తా, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఘనసన్మానం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంప్ కార్యాలయం నేడు 10 మంది పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి మిఠాయిబాక్సు ఇచ్చి ఘనంగా సన్మానం చేసారు. మేడే సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటనలో కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని, అందులో భాగంగా నాలాచట్టం రద్దు, ఉచిత ఇసుక, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో నిర్మాణ రంగంలో లక్షల మంది జీవితాలకు భద్రత కల్పిస్తుంది అని,అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు నిర్మించడం, ముఖ్యంగా కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అన్ని ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలకు కావలిసిన ఉద్యోగులను తీర్చిదిద్ది ఉపాధి అవకాశాలు సృష్టిస్తాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, వెన్నపు చక్రధర్‌రావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, బోళ్ల కృష్ణ మోహన్, చీకట్ల వెంకటేష్, డిఆర్‌యుసిసి సభ్యులు ముత్యాల



అనిల్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బండి నరేంద్ర, లాయర్ దుర్గా ప్రసాద్, బాబ్జి, నరాలశెట్టి సూరిబాబు, యాళ్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నారెడ్కో చే అవగాహన సదస్సుల నిర్వహణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి మరియు పనితీరును మెరుగుపర్చుడానికి నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) అవగాహన సదస్సులను ఏర్పాటు చేయనున్నట్లు నారెడ్కో కాకినాడ చాప్టర్ ప్రెసిడెంట్ పేర్ల వెంకట వేణుగోపాలరావు, సెక్రటరీ ఉపేష్ తెలిపారు. కాకినాడ మోహన్ నగర్ శారదదేవిగుడి వద్దగల భవన కార్మికుల కమ్యూనిటి హాల్లో నారెడ్కో ఆధ్వర్యంలో మేడే వేడుకలు భవన నిర్మాణ కార్మికుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాని కి నారెడ్కోసెక్రటరీ ఉపేష్ స్వాగతం పలికారు. కార్యక్రమానికి నారెడ్కో కాకినాడ చాప్టర్ ప్రెసిడెంట్ పేర్ల వెంకట వేణుగోపాలరావు అద్యక్షత వహించగా ప్రముఖ ఇంజనీర్ డా. బాదం సుందరావు, ప్రముఖ అర్కిటెక్ట్ రాజశేఖర్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. డా॥ బాదం సుందరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పని సమయంలో సెల్ ఫోన్లు వాడటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు పని చేసేముందుగా వారి సేఫ్టీని చూసుకోవా లన్నారు. అర్కిటెక్ట్ రాజశేఖర్ మాట్లాడుతూ భవన నిర్మాణ యజమానులు బిల్డర్స్ కార్మికుల ప్రమాదాల నివారణకు సేఫ్టీ అగ్రిమెంట్ చేసుకుని ఇన్స్యూరెన్సు చేయించాలన్నారు. నారెడ్కో కాకినాడ చాప్టర్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలుపుతూ, నిర్మాణము జరుగు ప్రాంతములో సేఫ్టీ పైన, భవన నిర్మాణ రంగ కార్మికులు వృత్తి నైపు ణ్యాలు పెంపొందించేందుకు భవిష్యత్లో పలు వర్కుషాపులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంస్థ సెక్రటరీ ఉపేష్ మాట్లాడుతూ భవన్నకార్మికుల కమ్యూనిటి హాల్లో కార్మికులకు సేఫ్టీపై అవగాహన కల్పించే విదంగా చిత్రాలను గీయించనున్నట్లు వెల్లడించారు. అనంతరం అతిథులు చేతుల మీదుగా భవన నిర్మాణ రంగములో విశేష ప్రతిభ కనబరిచిన కార్మికులకు సాలువాలు కప్పి నూతన వస్త్రాలు బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ విత్తనాల నాగేశ్వరరావు, కార్యవర్గం పెన్మెత్స పృధ్వీ రాజు, యాళ్ళ వెంకటేశ్వరరావు, వీరంరెడ్డి రమణమూర్తి, దండెం రామకృష్ణ, వేదుల అచ్యుతరామారావు, పలువురు నారెడ్కో కాకినాడ సభ్యులు, శారదదేవి గుడి భవన నిర్మాణ కార్మిక సంఘం చిన్నుకృష్ణ, పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయండి

**– పిఠాపురం ప్రజా ప్రతినిధులతో భేటీలో**

**మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్ ఆర్సీపి నాయకులు, ప్రజా ప్రతిని ధులు కార్యకర్తలు పనిచేయాలని మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో... పిఠాపురం నుండి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి తరలి వెళ్లారు. కౌన్సిలర్లు ప్రజాప్రతి నిధులను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మంచి చేసేందుకు ఒక అడుగు ముందుకే వేస్తాము తప్ప ఎన్ని కష్టాలు వచ్చినా వెనకడుగు వేయమన్నారు. అనేక ప్రలోభాలకు గురిచేసి బలం లేకపోయినా మున్సిపాలిటీలను కైవసం చేసుకునే ధోరణి నడుస్తుందని,ప్రజాస్వామ్యానికి ఇది మంచి పద్ధతి కాదన్నారు. విలువలకు, విశ్వసనీయతకు కట్టుబడి నిలిచిన ప్రతి ఒక్కరికి హ్యాట్సాఫ్ చెబుతున్నానన్నారు. కార్యకర్తల కష్టాన్ని కళ్ళారా చూశానని, భవిష్యత్తులో ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# కార్మిక చట్టాల అమలుకై ఐక్య పోరాటాలకు పిలుపు

**– వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు**




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సిఐటియు ఆధ్వర్యంలో రంపచోడవరంలో ప్రపంచ కార్మికుల పండగ మేడేను కార్మికులు ఘనంగా నిర్వహించారు. రంపచోడవరం సీఐటీయూ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ సీనియర్ నాయకురాలు కె.మంగమ్మ 139 మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 12గంటల పని దినాలను వ్యతిరేకిస్తూ నాడు చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి 8గంటల పని దినాలను సాధించిన రోజే మేడే అని, మేడే స్ఫూర్తితో కార్మికులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై చేస్తున్న శ్రమ దోపిడీని ఎదురించి ఐక్య పోరాటాలు చెయ్యాలని, కనీస వేతనం అమలుకై సంఘాటితం కావాలని, కార్మికులకు నష్టం చేసే విదంగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లును రద్దు చేసే వరకు నిరంతర పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు రామలక్ష్మి, మంగమ్మ, సింగారమ్మ, ఆశా నాయకులు శ్రీలక్ష్మి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, పద్మ, విఓఎ నాయకులు రామకృష్ణ, మధ్యాహ్న భోజన పథకం నాయకులు అమ్మాజీ కార్మికులు పాల్గొన్నారు. రంపచోడవరంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, తాపీ పనివారు సంఘం, ఎలక్ట్రికల్ వర్కర్లు యూనియన్, జట్టు కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం







**– ఉద్యోగాల తొలగింపు కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వ్యవస్థకు నిరసనగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని 139వ మే డే పిలుపు.**

**– భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ**

**– ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ పిలుపు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అమెరికా చికాగో నగరంలో కార్మికులు 1886లో మే ఒకటవ తేదీన 8 గంటల పని దినాల కోసం పోరాడుతూ హే మార్కెట్ వద్ద సమావేశమై తమ రక్తాన్ని ఎర్రజెండాగా ఎగరేసి విజయం సాధించారో దాన్నే 139 సంవత్సరాలుగా దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో పోరాడుతూ ఒక్కొక్కటిగా సాధించుకున్న 44కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్స్‌గా కుదించిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు నెమ్మదిగా నిలిపివేస్తూ వాటి స్థానంలో ఔట్సోర్సింగ్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చి కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక హక్కులను అణిచివేస్తున్నాయన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని కుటిలత్వాన్ని ప్రదర్శిస్తూ నల్ల రైతు చట్టాలను ప్రవేశపెట్టడానికి సతవిధాలా ప్రయత్నిస్తున్నాయి, దీనిని రైతులు ప్రతిఘటిస్తున్నారు. పెద్ద ఎత్తున ఢిల్లీలో రైతు ఉద్యమాలు చూస్తున్నాం, మరోపక్క ప్రైవేటీకరణ పేరుతో కారు చౌకగా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ యాజమాన్యానికి దారాదత్తం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు వలన దేశంలో పేద మధ్యతరగతి ప్రజలు కొనుగోలు శక్తి రోజుకు క్షీణిస్తుంది. దీని కారణంగా ఉచితాలపై ఆధారపడిబ్రతకాల్సిన దుస్థితికి ప్రజలు నెట్టవేయబడుతున్నారన్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని రాయితీల రూపంలో ఇస్తూ, వీటి భారాన్ని పన్నుల రూపంలో సామాన్య ప్రజలపై వేస్తుంది దీని ఫలితంగా పెట్రోల్ డీజిల్, మందులు, ఆహార ధాన్యాలు అత్యవసర నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై వీటి ప్రభావం పడుతుందన్నారు. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజా హక్కులను కాలరాస్తూ ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం మరియు ఎన్కౌంటర్ల పేరుతో దేశ పౌరుల్ని అంతమొందించి తమ దోపిడీని కొనసాగిస్తున్నాయి. అగ్రగామిగా నిలిచిన పెట్టుబడిదారీ వ్యవస్థ అమెరికా దేశంలో ట్రంపు చేస్తున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా అక్కడి కార్మిక వర్గం శ్రమకు తగిన ఫలితాన్ని ఇవ్వాలని ప్రస్తుతం పోరాటంలోకి దిగుతున్నారు, ఈ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజలకు మేలు చేయలేదని అర్థమవుతుంది, కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక వర్గాలు కలిసి సోషలిస్ట్ విప్లవాన్ని జయప్రదం చేసినప్పుడే, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చివేసి దాని స్థానంలో సోషలిస్ట్ సామ్రాజ్యాన్ని నిర్మించినప్పుడు కార్మికులు రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగిపోయి సమ సమాజాన్ని స్థాపించగలుగుతాం అని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోనసీమ, కాకినాడ,తుని తదితర ప్రాంతాల్లో ఆర్‌సిపిఐ, ఎఫ్ఎన్‌టియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం నాగమణి, శివకోటి రాజు,మరియు పిఎన్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వి.మంగ, ఎఫ్ఎన్‌టియు నాయకులు కె.వి.రెడ్డి, పిఎన్ఎస్ జిల్లా నాయకులు వరలక్ష్మి మరియు డివిజన్ మండల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కాంతి కిరణ్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.కాంతి కిరణ్ సిద్ధాంత వ్యాసం "ఎన్‌హాన్స్డ్ ఫేక్ న్యూస్ డిటెక్షన్ త్రూ హైబ్రిడైజేషన్ ఆఫ్ డీప్ లెర్నింగ్ అండ్ నేచర్-ఇన్‌స్పైర్డ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది.

ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. ఎస్.కాంతి కిరణ్ తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎం.శశి మరియు విశాఖపట్నంలోని జివిపి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.బి.మాధురి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# లయన్స్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు




**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ది రాజమండ్రి బార్ అసోసియేషన్ సభ్యులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు జరిగింది.

ఈ అవగాహన సదస్సుకు లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం అధ్యక్షులు మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్త అధ్యక్షత వహించగా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శోభనాద్రి శాస్త్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రకళ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పట్నాల విశ్వనాథ్ ఎల్సిడి ప్రజెంటేషన్‌తో బార్ కౌన్సిల్ సభ్యులకు క్యాన్సర్‌పై అవగాహన కలిగించారు. డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, కాలుష్యం, కల్తీలు, ఒత్తిడి వంటివి క్యాన్సర్ పెరగడానికి కారణం అవుతున్నాయని వివరించారు. క్యాన్సర్‌ని ప్రథమ దశలో గుర్తిస్తే కనుక చాలామంది ప్రాణాలు కాపాడ వచ్చని చెప్పారు.

ధూమపానం, ఆల్కహాలు వంటివి చాలా రకాల క్యాన్సర్‌కి కారణాలుగా చెప్పారు. సర్వికల్ క్యాన్సర్ నివారించడానికి హెచ్పీవీ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిందని, దీనిని చిన్న వయసులో 9 సంవత్సరాల లోపు ఇవ్వడం వలన హండ్రెడ్ పర్సెంట్ కచ్చితంగా ఫలితాలు ఉంటాయని తెలిపారు. సెల్‌ఫోన్ రేడియేషన్ కూడా బ్రెయిన్ క్యాన్సర్‌కి కారణం అవుతుందని రిపోర్టులు తెలియజేస్తున్నాయి కానీ దీనిపై మరింత లోతుగా అధ్యయనం జరగాలి అన్నారు. సెల్ ఫోన్ తక్కువ వినియోగం చేయడం వలన అలాగే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వలన సెల్ ఫోన్ రేడియేషన్ ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు.

ప్రత్యేకించి పిల్లలు సెల్ ఫోన్‌కి దూరంగా ఉండటం మంచిదని అన్నారు. అనంతరం డాక్టరు పట్నాల విశ్వనాథ్ ని దుస్సాలువతో సత్కరించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు సభ్యులందరికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెన్న కుమారస్వామి, ట్రెజర్ రాఘవరావు, అడ్మిన్ గ్రంధి వసంత కుమారి, బార్ కార్యదర్శి బి.రమేష్, బార్ ట్రెజర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం, కొమరగిరిపట్నం లో 100 సంవత్సరాల తర్వాత అతి పురాతన శక్తిగల తల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి గుడి పునఃనిర్మాణంలో భాగంగా గురువారం అమ్మవారి పుట్టింటి వారు గంధం సత్యనారాయణ కుటుంబ సభ్యులు (నర్సాపురం), అత్తింటి వారు అదుర్తి రామ్మోహన్‌రావు కుటుంబ సభ్యులు పాల్గొనగా, ఉదయం గం. 7:20 ని.ల.కు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు మెట్ల రమణబాబు, శేషవేణి దంపతులచే శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమ ంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్, అల్లవరం మండలం టిడిపి అధ్యక్షులు దెంతుకూరి సత్తిబాబు రాజు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మంతన ఫణి, గ్రామ టీడీపీ అధ్యక్షులు మంతెన సురేష్ రాజు, మెట్ల రామ్మూర్తి, సొసైటీ సీఈఓ కొమ్మూరి సత్తిబాబు, టీడీపీ నాయకులు గునిశెట్టి రోహిణి కుమార్, పరసా కిరణ్ కుమార్, ఆకుల చంటి, ఆకుల మధు, దాట్ల పాండురంగరావు, అదుర్తి శ్రీనివాస్, మన్యం సూరిబాబు, ఆకుల రాము, ఆకుల తాతాజీ, సంగీతం తాతాజీ, దాట్ల శిల్పి రాజు, సంగీతం బాబులు, బళ్ల సూర్యారావు, దంగేటి శ్రీను, ఆకుల శివ, నంద్యాల సత్యనారాయణ, ఆకుల పురుషోత్తం, మురమళ్ళ భగవాన్, అడ్డగళ్ల శ్రీను, పప్పుల దుర్గారావు, లింగోలు శ్రీను, గుర్రం దొరబాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన తరగతులకు విశేష స్పందన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంథాలయం, కాకినాడలో 4వ రోజు ది 01/05/2025 వ తేదీన వేసవి విజ్ఞాన తరగతులు విశేష స్పందన లభించింది అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి.ప్రసాద్ తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ఉదయం 8 గంటల నుండి 8:30 గం.ల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు కమ్యూనికేషన్స్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై ఎం.సత్య బాల శిక్షణ ఇవ్వడం జరిగినది. 9:30 గంటల నుండి 9:40 గంటల వరకు విద్యార్థులకు విరామం. 9:40 గం.ల నుండి 10:20 గం.ల వరకు రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు బి.సూర్యనారాయణ మాస్టారు విద్యార్థులకు ఓరిగామి, పేపర్ క్రాఫ్ట్ కోర్స్‌పై శిక్షణ ఇవ్వడం జరిగినది. 10:20 గంటల నుండి 11 గంటల వరకు విశ్రాంత ఉపాధ్యాయులు నోరి బలరామకృష్ణ మాస్టారు విద్యార్థులకు సృజనాత్మక నైపుణ్యం మరియు స్టూడెంట్ మ్యాజిక్, చెట్లు పెంపకంపై రకరకాల పాటలు పాడి విద్యార్థినీవిద్యార్థులను ఉత్తేజపరిచి ఆనందింప చేయడం జరిగినది. 11:00 గంటల నుండి 11:30 గంటల వరకు విశ్రాంత ఉపాధ్యాయులు పుట్ట సోమన్న చౌదరి విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ ప్రోగ్రామ్స్ నిర్వహించి ఆయనే స్వయంగా బహుమతులు కొనుగోలు చేసి అందచేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి.ప్రసాద్, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, జి.ప్రసాద్, వి.అరుణ మరియు స్థానిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు 51 మంది పాల్గొనడం జరిగినది.

# నిరంతర పర్యవేక్షణతో పెన్షన్ల పంపిణీ ప్రక్రియ



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిరంతర పటిష్ఠ పర్యవేక్షణతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక 12 వార్డు గాంధీ బజార్ నందు ఇరువురి వృద్ధ మహిళలకు పింఛన్లు స్వయంగా జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా జిల్లా కలెక్టర్ 12వ వార్డు గాంధీ బజార్ ప్రాంతంలో పర్యటించి ప్రక్రియను పరిశీలించామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును నిశితంగా పరిశీలించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు పూర్తిస్థాయిలో పంపిణీకి కృషి చేయడం జరుగుతోందని ఇంకా ఎవరైనా మిగిలి యుంటే మూడో తేదీ లోగా పూర్తి చేయనున్నట్లు వివరించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.లబ్ధిదారులు ఈ పింఛను పంపిణీ విధానాన్ని అత్యంత సానుకూలంగా స్వీకరిస్తున్నారని, ఇంటికి నేరుగా వచ్చి పింఛను అందించడం ఎంతో సంతోషంగా ఉందని చెబుతున్నారు. దీనివల్ల వృద్ధులు పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని ఈ నిర్ణయం ద్వారా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వానిది ఒక కీలకమైన అడుగని పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నార న్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పెన్షన్ మొత్తాన్ని పెంచి సమాజంలోని పేద బలహీనవర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు బలహీనులు, వితంతువులు, వికలాంగుల కష్టాలను తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ప్రధాన సంక్షేమ చర్యగా పింఛన్ మొత్తాన్ని పెంచిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహి ళలు, నేత కార్మికులు, గీత కార్మికులు, మత్స్యకారులు, ట్రాన్స్జెండర్లు, డప్పు కళాకారులు మరియు ఇతర అర్హులైనవారికి నెలకు రూ.4 వేలు అందిస్తున్నారన్నారు. దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచారని, పూర్తి స్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్, కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు వరకు పింఛన్ పెంచారన్నారు. పింఛన్ల కంపెనీ కార్యక్రమం జిల్లాలో వేగంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.వి.ఆర్.రాజు, సిబ్బంది, వార్డు ప్లానింగ్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఎడ్మిన్ సూరి బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం వరకు 91.43 శాతం మందికి

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

– కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో 2,34,576మంది పెన్షన్ లబ్ధిదారులలో మధ్యాహ్నం వరకు 2,14,463 మందికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక హుకుంపేట గ్రామ పంచాయతీ కాపుల పేటలో ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ అధికారుల ద్వారా అత్యంత పకడ్బందీగా ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన విధంగా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,34,576 మందికి రూ.102, 08, 64,500లకి గాను మధ్యాహ్నం వరకు 2,14,463మందికి93, 12,99,000 వేలు పంపిణి చెయ్యడం జరిగిందని తెలిపారు. సందర్భంగా హుకుంపేట కాపుల పేటకు చెందిన మంచనా పడ్డ (బెడ్ రీడెన్)తదితరులకు పెన్షన్ సొమ్ము అందచేశారు. కలెక్టర్‌చేతుల మీదుగాచామకూరి నారాయణ స్వామి – వృద్ధాప్య. పింఛను, బెజవాడ సత్యనారాయణ – దివ్యాంగ పింఛను, మానేపల్లి జయ – వితంతు పింఛనును సొమ్ము అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడివో డి.శ్రీనివాసరావు,మండల ప్రత్యేక అధికారి/ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్ జ్యోతి, పెన్షన్ చెల్లింపు అధికారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నేడే 139వ ఉత్సవాలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ ఆర్టీవో ఆఫీస్ ఆవరణలో మే డే 139 వ ఉత్సవాలు భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి సిపిఐ కాకినాడ జిల్లా సమితి సభ్యులు కొమ్మర్తి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఎగరవేశారు అనంతరం కేకులు. స్వీట్లు. చాక్లెట్లు పంచారు ఈ సందర్భంగా కొమ్మర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమ పోరాటాలను కార్మికుల ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికాలోని చికాగో నగరం హే మార్కెట్ వద్ద పారిశ్రామిక రంగ అసంఘటిత కార్మికులు సాటి మనుషులుగా గుర్తించకుండా పెట్టి చాకిరి చేయిస్తూ పగలంతా పనిచేస్తూ వారికి తగినంత విశ్రాంతి లేకుండా వారి శ్రమను దోచుకుంటూ వాళ్ళ హక్కులను కాలరాస్తున్న సందర్భంలో కార్మికులంతా సమావేశం ఏర్పాటు చేయించుకొని పని గంటలు ఎనిమిది గంటలే చేయాలి 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి అని నిర్ణయించుకుని అమెరికాలోని చికాగో నగరంలో పురవీధులలోలక్షలాదిమంది కార్మికులతో ర్యాలీలు ప్రదర్శనలు సభలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో యాజమాన్యం పోలీసుల అండదండలతో కార్మిక ఉద్యమాన్ని అణిచివేయాలని కుట్రలు కుతంత్రాలు పాల్పడిన యాజమాన్యం. మరొకపక్క కార్మిక ఉద్యమం ఎగసిపడుతూ లాఠీలను లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపించడం జరిగింది.ఈ నేపథ్యంలోనే పోలీసులు కాల్పులు జరుపగా కార్మికులు ప్రాణాలు అర్పించడం కాల్పుల్లో కార్మికులు చనిపోవడం నగరమంతా రక్తం చింది రోడ్లంత రక్తంతో ఆవరించి ఉన్నది అమరుల చిందిన రక్తం తో నింపిన జెండానే ఎర్రజెండా అని ఇప్పటికీ 139వ మే డే ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది ఈనాడు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక 44 లేబర్ చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా వాటిని నాలుగు లేబర్ కోడులుగా కుదించారని కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.మధు, బి.బంగారయ్య, పిల్లి శివ, ఎస్.భాస్కర్ రావు, షబీర్, కె.రవి, కె.వినయ్, చిన్ని, ఎస్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఎండనక వాననక ఆరుగాలం కష్టించి పంటను పండించి మానవాళికి ఆహారాన్ని అందించే రైతు ఒక శ్రామికుడు. ప్రాణాలకు తెగించి దేశ సరిహద్దులను కాపాడుతూ దేశప్రజలు ప్రశాంతంగా జీవించే అవకాశం కల్పించిన ప్రతి సైనికుడు ఒక శ్రామికుడు. గనులను తవ్వి దేశసంపదను వృద్ధిగావించే ప్రతి కార్మికుడు ఒక శ్రామికుడు. కర్మాగారాల్లో పనిచేస్తూ దేశ అవసరాలను తీర్చే ప్రతి ఉద్యోగి ఒక శ్రామికుడని పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లిథానం పేర్కొన్నారు. గురువారం రావులపాలెంలో సిపిఐ పార్టీ కర్రి రామిరెడ్డి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలుకు ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి సేవలందించే కమ్మరి, కుమ్మరి,క్షురకుడు,పాదరక్షల తయారీదారు వీళ్లందరూ శ్రామికులే. ప్రజలు సుఖజీవనం గడపడానికి వసతిగల అందమైన గృహనిర్మాణం చేసేవారు శ్రామికులే. మానవాళి సుఖజీవనానికి అవసరమయ్యే పరికరాలను ఆవిష్కరించే ప్రతి శాస్త్రవేత్త ఒక శ్రామికుడే.ఇలా వివిధ రకాలైన శ్రామికులందరికీ ప్రపంచ శ్రామిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గొలుగురి కృష్ణారెడ్డి, కర్రి సత్తి రెడ్డి, కర్రి పోతారెడ్డి, కర్రి మహేష్ రెడ్డి, కొండే రామకృష్ణ, ఝాన్సీ లక్ష్మి, మహిళా సంక్షేమ ప్రెసిడెంట్ కర్రి రోజా, క్రిష్ ట్రాక్టర్ ప్రెసిడెంట్ పడాల బుల్ రెడ్డి,తాడి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

– ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి బాలికలగురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి మే నెల 18 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఎంపీసీ, బైపిసి, హెచ్ ఈ సి గ్రూపులకు దరఖాస్తు చేసుకోవాలని ఒక్కొక్క గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని ప్రతి గ్రూపు నుండి గిరిజన విద్యార్థులకు 36 సీట్లు ఇతరులకు 4 సీట్లు చొప్పున రిజర్వేషన్ కల్పించగా మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

# కిరాణా వ్యాపారస్తుడిపై దాడి



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** కిరాణా వ్యాపారస్తుడిపై తోటి కిరాణా వ్యాపారస్తుడు దాడికి పాల్పడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కిరాణా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చల్ల వీరభద్రంపై అదే గ్రామంలో కిరాణా వ్యాపారం చేసుకుంటున్న వేరే వ్యాపారస్తుడు గురువారం అతని గుమస్తాతో కలిసి కర్రలతో దాడికి పాల్పడ్డాడు. వీరభద్రంపై ఎప్పటి నుంచో కక్షతో వున్న ఆ వ్యాపారి అదును చూసి దాడికి పాల్పడ్డాడని, వీరభద్రంపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పలువురు కోరుకుంటున్నారు.

# విజయ సూర్తిని కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయ సూర్తిని కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సేట్, మండల టాపర్లు గా నిలిచిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు.

గురువారం మద్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మార్చి 2025 పదవ తరగతి పరీక్షలలో 600 మార్కుల సాధించి స్టేట్ టాపర్ గా నిలిచిన భాష్యం హైస్కూల్ విద్యార్థిని యాళ్ల నేహాంజలి, మండల టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగా హాజరై తమ ప్రతిభ, పట్టుదలలతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాలువాలు కప్పి అభినందించి, 10 వేల రూపాయలనగదు, ప్రేరణాత్మక పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో పదవ తరగతి పరీక్ష ముఖ్యమైన తొలి అంకమని, పదవ తరగతిలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయం జీవితంలో సమున్నత లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో అందుకోవడానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. చిన్నపుడు టెన్త్ పరీక్షలో తాను జిల్లా టాపర్ గా నిలిచిన సందర్భాన్ని అయన గుర్తు చేసుకున్నారు. అలాగే టాపర్లు , వారి తల్లిదండ్రులు అందరితో ఆయన ఆత్మీయంగా మాట్లాడుతూ టాపర్లు అందరూ ఇదే స్పూర్తితో తాము ఎంచుకున్న కోర్సులలో రాణించి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తాము చదువుకోలేక పోయినా, పేదరికంలో ఉన్నాతమపిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రుల ను ఆయన అభినందించారు. తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోయినా నిబ్బరంతో చదివి టాపర్ గా నిలిచిన విద్యార్థినికి అండగా నిలుస్తామని ధైర్యంగా ఉన్నత చదువులు కొనసాగించాలని భరోసా నింపారు. ముఖాముఖిలో ఒక విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించి ప్రైవేట్ స్కూల్ లో చదివించిన తమ కుమారుడి కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివించిన తమ కూతురు మంచి ర్యాంకు వచ్చిందని తెలియజేయగా, ప్రభుత్వ స్కూళ్లు పట్ల అపనమ్మకాన్ని తల్లిదండ్రులు వీడాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 9,108 మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్‌లో పాస్ అవడం ముదావహమని, ఇది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ భోధనా ప్రమాణాలకు దర్పణం పడుతోందన్నారు. 600 లకు 600 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచిన యాళ్ల నేహాంజలిని, ఆమె తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, ఉన్నత విద్యలో మరింత రాణించాలని కోరారు. అనంతరం టెన్త్ తరువాత తమ ఆశక్తి కనగుణంమైన కెరీర్ ఎంపిక గురించి, ట్రిబుల్ ఐటి, ఎంపిసి, బైపిసి తదితర కోర్సులు గురించి విద్యాశాఖ అధికారులు టాపర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జె.మనీ షా, జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్, కాకినాడ, పెద్దాపురం డిప్యూటీ డిఈఓలు ఎన్.వెంకటేశ్వరరావు, ఐ.ప్రభాకరశర్మ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్‌రాజశేఖర్,డిసిఈబి సెక్రటరీ యం.వెంకటేశ్వం ౕరావు, యంఈఓలు, హెడ్మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయదారుల అరెస్ట్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలను అరికట్టే చర్యలలో భాగంగా గురువారం కాకినాడ జిల్లా వ్యాప్తంగా దాడులు జరిపి అక్రమ విక్రయాలు జరపుతున్న వ్యక్తులను, మద్యాన్ని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని అసిస్టెంట్ ఎక్సైస్ సూపరింటెండెంట్ జయ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబందించి మండలాల వారిగా వివరాలను ఇలా తెలియజేసారు. పెదపూడి మండలం చింతపల్లి గ్రామంలో 22 క్వార్టర్ బాటిల్స్‌తో చీకట్ల సత్యన్నారాయణ, పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలోని దుర్గమ్మ గుడి సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద 16 క్వార్టర్ బాటిల్స్‌తో దుల్ల రాజు, తుని మండలం లోవకొత్తురు గ్రామంలో మరిడమ్మ గుడి దగ్గరలో 20 క్వార్టర్ల బాటిళ్లతో బిత్తిన లోవరాజు, పితాపురం పట్టనం డ్రైవర్స్ కాలనీలో 22 క్వార్టర్ బాటిళ్లతో అల్లంపల్లి సుబ్బారావు, ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామంలో 22 విస్కీ బాటిళ్లతో క్వార్టర్ బాటిళ్లతో పులవర్తి వెంకట మహేశ్వరరావు, కరప మండలం కొరిపల్లి వద్ద 16 విస్కీ, 5 బ్రాందీ క్వార్టర్ల బాటిళ్లతో పంపన సతీష్ కుమార్, కాకినాడ అర్బన్‌లోని నరసన్న నగర్‌లో 38 విస్కీ బాటిళ్లు,6క్వార్టర్ బాటిళ్లతో చీకట్ల సుబ్రమణ్యం అనే వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నామని తెలిపారు. నిందితులపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి చట్ట ప్రక్రారం చర్యలు గైకొంటున్నామని ఎఈఎస్ మౌనిక తెలియ జేసారు. దాడులు నిరంతరం కొనసాగుతాయని, బెల్ట్ షాపుల ద్వారా అక్రమంగామద్యంవిక్రయించేవారిపైచర్యలుచేపడతామనిఆమె తెలిపారు.

# రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమమే పరమావధిగా ప్రస్తుత రబీ సీజన్లో జిల్లా ఉత్పత్తిలో ప్రభుత్వ పరంగా కొనుగోలుకు నిర్దేశించిన 34% టార్గెట్ సరిపోని కారణంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే లక్ష్యంతో బహిరంగ మార్కెట్‌ను పూర్తిగా ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పన బహిరంగ మార్కెట్‌ను ప్రోత్సహించే సూచనలు ఇత్యాది అంశాలపై సమీక్షించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్లో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ సరిపోవడంలేదని టార్గెట్ ను పెంచాలని కోరుతూ రాష్ట్రస్థాయి అధికారులకు విన్నవించడం జరిగిందని మిల్లర్లకు సూచించారు. అదేవిధంగా మిల్లర్ల ప్రతినిధులు కూడా ప్రభుత్వాన్నీ టార్గెట్ పెంచాలని తమ వంతుగా కోరాలన్నారు. రబీ సీజన్లో ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా బహిరంగ మార్కెట్లో గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వ అధికారులు మిల్లర్లు సమన్వయంతో పాటుపడాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికై ఎంతగానో పాటుపడుతోందని ఆ దిశగా అందరూ సహకరించాలని కోరారు. జిల్లాలో ఐదు లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి అంచనా వేయడం జరిగిందని, దీనిలో 34 శాతం టార్గెట్ మాత్రమే ప్రభుత్వం



కేటాయించిందని, అధికారులు మిల్లర్ల అభ్యర్థనల మేరకు కొంతమేర టార్గెట్లను పెంచే అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్ ద్వారా విక్రయించుకునే వెసులుబాటును కల్పిం చాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలని మిల్లర్లను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం.బాల సరస్వతి, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి లక్ష్మీనారాయణ, మిల్లుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భాషాభాగాలపై విద్యార్థులకు అవగాహన



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్:** పెద్దాపురం శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంధాల యాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం విద్యార్థుల చేత పుస్తక పఠనం, కథలు చదివి ంచడం జరిగింది.ఎస్‌జిటిలు జి.వెంకట్రావు, పి.ఎస్.వాసులు నామవా చకం, సర్వనామం, క్రియ, విశేషణం, క్రియా విశేషణం, విభక్తులుపై వివరించడం జరిగింది. పిఇటి లచ్చబాబు విద్యార్థులనుద్దేశించి పత ంజలి అష్టాంగ యోగలో భాగంగా శరీరం, మనసు మరియు ఆత్మను శుద్ధిచేయుట వంటివాటిపై యోగా తరగతౕలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5 లక్షలు వైద్య సహాయం



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణం నాగంపేటకు చెందిన ఆకాశపు రమా సత్యశ్రీ (వెన్ను సంబం ధిత వ్యాధి) హైదరాబాద్ నిమ్స్‌కు వెళ్ళగా వైద్యానికి ఖర్చు ఎక్కువ అగుతున్న నేపధ్యంలో పెద్దాపురం మున్సిపల్ మాజీఛైర్మన్ రాజా సూరిబాబురాజు దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆయన స్పందించి స్ధానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.5 లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మాజీ ఛైర్మన్ రాజా సూరిబా బురాజు ఈ చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, యాళ్ళ వీరబాబు, తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ కలిగిందని ప్రత్తిపాడు నియోజవర్గం అభివృద్ధిపథంలో దూసుకు పోతుందని చెప్పుకోవడానికి సంతోషంగా ఉన్నామని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో టిడిపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మాట్లాడుతూ ఏలేశ్వరం మండలం అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పుకోవడానికి తాము ప్రజలు హర్షించదగ్గ విషయం అని అన్నారు. కొండ తిమ్మాపురం నుండి లింగంపర్తి వరకు సుమారు 4.59 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు. పెద్దనాపల్లి నుండి చిన్నంపేట జంక్షన్ వరకు కోటి 30 లక్షలు. తిరుమలి బస్టాండ్ నుండి తిరుమలి వరకు 70 లక్షలు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ రహదారి గత 16 సంవత్సరాలుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే పర్యటనకు వెళ్ళగా అక్కడ రైతాంగం ప్రజలు ఎమ్మెల్యే సత్యప్రభ ను వేడుకొన్నారని వెంటనే తాము అధికారంలోకి రాగానే ఈ రహదారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఈ రోడ్లు నిర్మాణానికి నాబార్డ్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు సూది బూరయ్య, పసల సూరిబాబు ఎస్ జి వి సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు ఎంపీడీవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.